# జాబు

డి. యల్. నారాయణరావు

విశీ కాశంపై అక్కడక్కడ నక్షత్రాలు....

కాంతివిహీనంగ మెరుస్తున్నాయి. చలి బాధ నుండి ముడుతలు బడిన తన శరీరాన్ని రక్షించు కుంటూ ఒక వృద్ధుడు పక్కపైనుండి లేచాడు. చుట్టుప్రక్కల గృహాలనుండి స్త్రీల శ్రావ్యకంఠా వినిపిస్తున్నాయి ముదుసలి రోడ్డుమీదకువచ్చి నిల బడ్డాడు, ఆరిపోయిన మునిసిపల్‌లైట్లు, కాంతి విహీనమౌతున్న నక్షత్రాలు మేలుకొలుపులుపాడు తున్న స్త్రీల కంఠాలు యివే ఆ ఏకాంతపథికునికి సహాయకులుగ ఆత్మీయులుగ దారిపొడుగున నిల బడ్డాయి అడుగులు ముందుకు పడుతున్నాయి, చేతి కర్ర ఊతంతో నడక జోరుగా సాగుతోంది.

బాటకు ఒకప్రక్క చెట్లపంక్తి, రెండవప్రక్క పబ్లిక్‌గార్డెన్, యిప్పుడు నఖమూలలా సూర్య కిరణాలు ప్రవేశిస్తున్నాయి, కాని చలి తీవ్ర రూపం దాల్చియే వుంది. బాటపై తీవ్రగమనంతో ప్రయాణం సాగిస్తున్నాడు. బాటంతా మంచుతో కప్పబడివుంది,

వృద్ధుడు ఆనందంతో నిలబడ్డాడు. తీర్థయాత్రికుడు ప్రథమంలో పుణ్యక్షేత్రం దర్శించినప్పుడు పొందే ఆనందాన్నే యీ ముదుసలి పొందుతున్నాడు, గుమ్మంముందు గోడకోపాతబోర్డు కట్టబడివుంది. దానిపై క్రొత్తగ పెయింట్ చేసిన అక్షరాలు కనిపిస్తున్నాయి. "పోస్టాఫీసు" అని. వృద్ధుడు లోపలికి ప్రవేశించి కూర్చున్నాడు. లోపల యిద్దరు ముగ్గురు వ్యక్తులు తమ తమ కార్యకలాపాల్లో నిమగ్నులై వున్నారు, లోపలి నుండి మాటలు పిలుపులు కిటికీ సందుల్లో నుండి స్పష్టంగా వినిపిస్తున్నాయి, "పోలీసు సూపరింటెంట్" పిలుపు గట్టిగ వినబడింది. వృద్ధుడు శబ్దంవైపువంగేడు, చేతిలో చుట్టపారేస్తూ ఉస్సురని నిట్టూరుస్తూ నోటితో పొగవదలి తన్నుతను సమర్థించుకొని వెను తిరిగేడు. మమతా మమ కారాలు, విశ్వాసంవల్ల యిప్పుడా వృద్ధుడు శీతల బాధకు లొంగడంలేదు.

మాస్టరుగారు ఉత్తరాలపై చిరునామాలు గబా గబా చదువుతున్నారు, వాటిని వారికి అందిస్తున్నాడుపోస్టుమేన్. అధికాభ్యాసంవల్ల పేర్లుచాలా తీవ్రంగా వెలువడుతున్నాయి, "కమీషనర్ సూపర్నెంట్, దివాన్, లైబ్రేరియన్. లోపలినుండి ఎవరో అరిచారు "కోచ్‌మేన్ ఆలీ" అని, వృద్ధుడు లేచేడు, కృతజ్ఞతగ ఆకాశంవంక చూశాడు. ముందుకువెళ్ళి కిటికీలోంచి తనచేయి పోనిచ్చాడు.

"బాబూ!"

"ఆఁ ఎవరది"

'యిప్పుడు మీరు.... కోచ్‌మేన్ ఆలీ అని పిలిచారు కదూ? నేనే ఆలీ. ఉత్తరం తీసుకోడానికివచ్చాను'

"మహాశయా! వీడోపిచ్చివాడు... రోజూ ఉత్తరం ఉత్తరం అంటూమమ్ము వేపుకతింటున్నాడు యితనికి ఉత్తరం యెప్పుడూ రాలేదు .... రాదు గుమాస్తా మాష్టరుగారికి సమాధానిమిచ్చారు

వృద్ధుడు నెమ్మదిగ అక్కడినుండి కదిలేడు. ఏ బల్లమీదైతే తాను ఐదు సంవత్సరాల నుండి కూర్చొని ఎదురుతెన్నులుచూస్తున్నాడో, అక్కడే చతికిల బడ్డాడు.

ఆలీ ఇంతకుముందో హుషారైన వేటగాడు. అతని ఆనందం అధికమౌతున్న కొలదీ ధైర్యం సాహసం - వేట అధికం కాజొచ్చింది. వేటకు దాసుడయ్యాడు యేవిధంగంటే నల్లమందు తినే వాడు ఒకపూట లేకపోతే ఎలాబాధపడుతాడో ఒక రోజు వేటకు పోకపోతే ఆలీ ఆలా బాధపడేవాడు. ఇతరులకంటికి కనబడని పక్షులైనా ఆలీ ఇట్టే

కొట్టగలిగేవాడు. అతనితీక్షణ దృష్టి పథంనుండి కుందేళ్లు లేళ్లు బ్రతికి బయట పడడం కష్టం. అతను యెల్లప్పుడు తన జీవితాన్నీ, కాలాన్నీ, స్నేహితులతోనూ వేటతోనూ గడిపేవాడు.

సంసార జీవితంలో యెప్పుడైతే కాలు పెట్టేడో పూర్వపు అలవాటులన్నీ మానుకున్నాడు. ఒక్కసారి తన జీవితమార్గాన్ని మరో వేపుకు త్రిప్పుకో గలిగాడు తనకుగలిగిన ఒక్కగాని ఒక్క కూతురుకు వివాహంచేశాడు, ఆమె తననుండి దూరమైంది. ఆమెభర్త వొక సైనికుడు. అతనితో ఆమె పంజాబ్ వెళ్లి పోయింది. ఐదుసంవత్సరాలనుంచి తల్లిలేని లోటును పూరిస్తూ ప్రాణంతో సమానంగా పెంచిన తన కూతురు దగ్గరనుండి జాబులేకపోవడమే అలీ జీవితం నిరుత్సాహంగ ఉండడానికి కారణం. యిప్పుడతనికి స్నేహము ప్రేమవాత్సల్యాలోవి గూఢత సన్నిహిత సంబంధం తెలుస్తుంది. పక్షులను కొట్టాలనే అట్టహాసం – ఆనందం – దీక్ష యిప్పు డతనికి లేదు.

యిప్పుడు వేటవిషయం పూర్తిగ మరచి పోయాడు. అతని జీవితంలో ఒకవిధమైన ఆశ, ఏకాంతత స్థానాన్ని యేర్పరచు కొన్నాయి. అతనెప్పుడూ పచ్చని పొలాలు నీలాకాశం గంభీరంగ ప్రవహించే సెలయేళ్లు పక్షుల కింకిలారావాలు చూస్తూ ప్రపంచమంతా పరస్పరమైత్రి సహకారం, ప్రేమలో నిర్మింప బడింది. దుఃఖం అనివార్యమైనదని బాధపడుతుంటాడు. యిలా ఆలోచిస్తూ వొకచెట్టుక్రింద కూర్చొని యేడుస్తున్నాడు ఆరోజు మొదలుకొని పోస్టాఫీసుకి వెళ్ళాలని ఉదయం నాలుగు గంటలకే లేచేవాడు, నేటి వరకు తన జీవితంలో యెప్పుడు ఉత్తరం వచ్చి యెరుగడు కాని... ఆశ . విశ్వాసంవల్ల శ్రద్ధతో అందరికన్న ముందే వస్తుండేవాడు.

అతనెప్పుడూ ఆఫీసులో ఒకమూల కూర్చుండే వాడు. ప్రజలంతా హేళనగ నవ్వుతుండే వారు, పోస్టుమేన్‌లంతా ఉత్తరాలు లే పోయినా ఆశను కల్పించి అతనినొక ఆటవస్తువులా ఉపయోగించుకోవాలని అతనిపేరు చదువుతుండే వారు. కాని అతను విశ్వాసంతో....ధైర్యంతో ప్రతిరోజు హాజరయే వాడు, అతడెన్నడు నిరాశ చెందలేదు.

ఒకనాడు అలీ తన ప్రత్యేక స్థలంలో కూర్చున్నాడు. కిటికీ తెరువగానే ప్రతిదినంలా లేచినిలు చోలేదివేళ,

"పోలీస్ కమీషనర్" మాష్టారు పిలిచేరు. ఒకనవీన యువకుడు ముందుకొచ్చేడు.

"సూపరెంటెండెంట్" ఒక కానిస్టేబిల్ ముందుకు మందగమనతోవచ్చి జాబులందుకొన్నాడు. యిలాగే మాష్టారు పూజారిలా నామ మంత్రాలు జపిస్తుండేవారు.

అందరూ వెళ్ళిపోయారు. అలీకూడ లేచేడు. పోస్టాఫీసుకు నమస్కారంచేసి వెళ్ళిపోయాడు. యివాళ అతడు అవమానింపబడలేదు.

"ఆ మనిషి" పోస్టుమాష్టరుగారడిగేరు "పిచ్చివాడా!" "ఎవరండీ! అలీ! ఆఁ....హూ...." గుమాస్తా సమాధాన మిచ్చేడు. "అతను షుమారు ఐదు సంవత్సరాలనుండి వస్తున్నాడు. అతనిపేర యెప్పుడూ ఉత్తరంలేదు ప్రత్యేకంగ జాబులు వ్రాయడమే పనిగ పురస్కరించుకొనేవ్యక్తినుండి ఆశిస్తుండవచ్చు' హాస్యంగ అన్నారుమష్టారు.

'బాబూ! అతను మహాపాపి. బహుశా ఎక్కడో ఖూనిచేసివుంటాడు. అందుకే పిచ్చివాడలా యిలా తిరుగుతున్నాడు మారువేషంలో అన్నాడు పోస్టుమేన్.

మాష్టరుగారు చెప్తున్నారు పిచ్చివాళ్ళనుగూర్చి: "ఒ సారినేను అహమ్మదాబాదులో పిచ్చివాళ్లని చూశా. ఒకడు మట్టితో చిన్నచిన్న బొమ్మరిల్లుకట్టి వాటిని కూలదోస్తున్నాడు. యింకో అలవాటు ప్రతీ రోజు ఒక ప్రత్యేకమైన రాతికి నీళ్లుపోస్తుండే వాడు,

రెండవాడు పిచ్చిపిచ్చిగా వాగుతూ నోటికి వచ్చినట్లు పాడుతుండేవాడు. వాడిపాటకు అంతు లేదు. మూడవవాడు తన తలనుతాను స్వయంగ బాదుకుంటు యేడుస్తుండేవాడు.

పోస్టాఫీసులో ప్రతివ్యక్తి పిచ్చివాడి ప్రసంగమే చేస్తున్నారు. ప్రత్యేక వ్యక్తులు గౌరవ పీయులు మాత్రం .... అప్పుడప్పుడు .... జాలి ప్రకటిస్తూ విచారిస్తూ విశ్రాంతి తీసుకొంటున్నారు.

కొద్దిసేపటికి మాష్టారు లేచేరు. ఆయనన్నారు "జనుల ప్రతీతి యేమంటే పిచ్చివాడు తన నిర్మిత సంసారంలో వుంటాడు. అతనికోసం మనమంతా పిచ్చివాళ్ళం కావాలి పిచ్చివాడికీ కవికీ యీ ప్రపంచమంత ఒక్కలాగే కనిపిస్తుంది" ఆఖరిమాట టూ ఆ ఆఫీసులో కవిగా చెలామణియే. గుమస్తావైపు వికటంగ చూసి వెళ్ళిపోయారు. ఆఫీసంత శాంతంగవుంది.

## 2

చాల రోజులనుండి ఆలీ ఆఫీసుకు రాలేదు. అతనినెవరాటంక పెట్టేరు? యీ విషయం తెలుసుకోవాలని ప్రతి వ్యక్తి ప్రయత్నించేడు. అంతిమంలో ఒకరోజు హాజరయాడు శ్వాసతీసుకోడానికి చాలబాధపడుతున్నాడు. అతనిముఖంలో మృత్యుదేవత చిరుగజ్జెలతో తాండవమాడుతుంది యిదివరలోలా తన ప్రత్యేక స్థానాన్ని ఆక్రమించలేదు.

"మాష్టరుగారూ!" శిక్షకుడి లా పిలిచేడు, "తమ ఆఫీసుకు మరియమ్మనుండి జాబేమైన వచ్చిందా? " మాష్టరుగారినుండి సమాధానం రాలేదు.

"నా పేరు ఆలీ! " ఆలీ మళ్లా అన్నాడు.

'నాకు తెలుసు యేం! మీ మరియమ్మ పేరిక్కడ రిజిష్టరు చేయబడిందనుకుంటున్నావా?' గర్జించారు మాష్టరుగారు,

"దయచేసి వ్రాసికోండి బాబూ! ఒకవేళ నే లేకపోయినా జాబువస్తే. .అది చాలా మహత్తరమైన దైవుంటుంది ... అతీతమైనది " పాపం! మూడువంతుల జీవితాన్ని క్రూరంగ వేటలో గడిపిన ఆలీ యిదెలా తెలిసికోలేకపోయాడో మరియమ్మ పేరు తన తండ్రికితప్ప....తదితరుల దృష్టిలో ఒక దమ్మిడీ విలువకూడ చేయదని.

"నీకు బుద్ధిలేదు" విసుగుగ అన్నాడు. కళ్లు పెద్దవి చేసేరు....గద్దించేరు...వెళ్ళిపో యిక్కడినుండి. మేము నీ వుత్తరాలు తింటున్నామను కొన్నావా? బలంగా కిటికీలుమూసి వెళ్ళిపోయారు.

ఆలీ అడుగుల్లో అడుగులేస్తు...గడగడ వణుకుతూ కళ్ళనీళ్ళు కారుస్తు. బయట్కివస్తూ.... వెనుదిరిగి దీనంగ అఫీసువైపు .మూయబడిన కిటికీవైపు ఒక్కసారిగ చూసేడు. అసహాయతతో అతని పెదిమలు వణుకుతున్నాయి. ధైర్యం- దీక్ష నేటికి అంతరించింది. కాని మళ్లీ ధైర్యం తెచ్చుకోడానికి ప్రయత్నించాడు. అత నమకొంటున్నాడు మరియమ్మ క్షేమం తప్పక తెలుస్తుందని, యెలా విస్వసించడం - ఆలీ పదధ్వని విని వెనుదిరిగి చూచేడు. గుమాస్తాగారు వస్తున్నారు, వంగి నమస్కరిస్తూ 'బాబూ!' అని పిలిచేడు.

గుమాస్తాగారికి ఆశ్చర్యం వేసింది, కాని ఆయన సహృదయులు నమ్రతగ ఆగి...ఏవిటన్నారు,

'ఇలా చూడండి' ఆలీ ఒక పాతడబ్బీతీసి అందులోనుండి ఐదు బంగరు నాణెములుతీసి ఆయన చేతిలో పెడుతూ "ఆశ్చర్యపడకండి యివి మీ కెంత వుపయోగపడతాయో నాకంత వుపయోగకారి కాజాలవు. కాని తమ రొక సహాయం చేయాలి.

'ఏమిటది?'

"మీరు పైనేం చూస్తున్నారు? ఆలీ ఆకాశం వైపు చూస్తూ అడిగేడు,

"ఆకాశం"

"అక్కడ దైవ మున్నాడు. నే నీతని సమక్షంలో యివి మా కిస్తున్నాను, యెప్పటికైనా సరే! నా మరియమ్మ దగ్గరనుండి జాబువస్తే నాకు పంపండి"

"యెక్కడికి పంపాలి?" చకితుడై అడిగేడు గుమాస్తా.

నా సమాధి దక్కరకు,

ఏవిటీ?!

'ఆఁ .ఆశ్చర్యపడకండి నిజం చెపుతున్నారు, యివాళ నా అంతిమదినం- దురదృష్టవంతుణ్ణి, నా కూతురు మరియమ్మను అంతిమదశలో చూడలేకపోయా ఆమె దగ్గరనుండి జాబైనా పొందలేని పాపిని క్రూరుణ్ణి, అతని కళ్లు నీళ్ళతో నిండిపోయాయి,

గుమాస్తా నెమ్మదిగ వెళ్ళిపోయాడు.. జేబు బరువెక్కి బంగారు నాణెములతో తూగుసోంది.

## 3

ఆలీ మళ్లీ యెవ్వరికీ కనుపించలేదు. అతని విషయం పట్టించుకొన్నవారే లేకపోయారు

ఒకరోజు పోస్టుమాస్టారుపై ఒక విపత్తువచ్చి పడింది. ఆయన కుమార్తె మరొక పట్టణంలో జబ్బుతోవుంది. ఆమె క్షేమసమాచారం తెలుసుకోవాలని ఆరాట పడుతున్నాడు. టపా లొచ్చేయి ఉత్తరాలు బల్లపై గుట్టలా పోయబడ్డాయి. మాష్టరు దృష్టి ఒక కవరుపై బడింది. ఆతృతతో తీశేరు కాని దానిపై "కోచ్‌మేన్ ఆలీ," అని చిరునామా వ్రాయబడివుంది. ఒక్కసారిగ ఉలిక్కిపడ్డారు. ఆలీ! నమ్రతగ అడిగిన మాటలు రింగు మంటున్నాయి. ఆశ్చర్యం, దుఃఖం వల్ల అధికారంలోని అహంభావం అతనిలో యిప్పుడులేదు. నిరీక్షణలోని ఆవేదన అతృత మాష్టరుగారి స్వానుభవంవల్ల అర్ధమైంది. మానవ హృదయం ఒక్కసారి పైకుబికింది. యీ జాబుకోసమే పాప మా వృద్ధుడు ఐదుసంవత్సరాలనుండి నిరీక్షించివున్నాడు. యిది అతని కూతురు మరియమ్మ వ్రాసివుంటుంది

లక్ష్మీదాస్! మాష్టరుగారు పిలిచేరు.

అయ్యా! అంటూ ఆలీచే బహుమానమందిను గుమాస్తాగారు వచ్చేరు. యిదిగో మీ ఆలీ జాబు, అత నిప్పు డెక్క డున్నాడు?

"నే తెలుసుకొని అందజేస్తాను"

ఆరోజు మాష్టరుగారికి జాబు రాలేదు రాత్రంతా నిదురపట్టలేదు. మూడు గంటలకే లేచి ఆఫీసుతీసి కూర్చున్నారు. నాలుగు గంటలకు ఆలీ వస్తాడు. అప్పుడు నేనే స్వయంగ జాబతని కిస్తాను. అనుకుంటున్నారు, ఆలీ హృదయాన్ని, ఆత్మను నిరీక్షణలోని ఆతృత ఆవేదన తెలుసుకోగలిగేరు మాష్టరుగారు ఒక్క రాత్రి తాను పొందినబాధ, వేదన ఆందోళన గంభీరుడు ఆలీ ఐదు సంవత్సరాలనుండి అనుభవిస్తున్నాడు. సానుభూతిగ హృదయం వణికింది కన్నీటితో చక్కిళ్లు తడిశాయి. తలుపు తట్టినశబ్దం వినబడింది. అతను తప్పక ఆలీ అయివుంటాడు. కుర్చీనుండి లేచేరు. ఆ పితృహృదయం ఎదుటి దుఃఖిత పితృహృదయాన్ని గ్రహించింది. ద్వారం త్వరగా తెరిచారు.

"తమ్ముడూ! ఆలీ! లోపలికరా!" జాబిస్తూ పిలిచేరు. అతడు పూర్తిగ వంగిపోయాడు. బయటే నిలబడివున్నాడు

ఆలీ! కర్రపై వంగేడు. అతని కళ్లు యెర్రబడి వున్నాయి. సంతత ధారాపాతంగ నీళ్లు కారుతున్నాయి. తనచే అవమానింప బడినవాడు కఠోరంగ క్రూరంగ అతని కళ్లు మెరిశాయిగాని యివాళ సౌజన్యరేఖలు తాండవిస్తున్నాయి. అతను కళ్లు పైకెత్తేడు. అతని కళ్ళలోని ప్రకాశ కిరణాల బారినుండి మాష్టరుగారు తప్పుకోలేక పోయారు

లక్ష్మీదాసు తన కుర్చీలో కూర్చుంటూ, మాష్టరు ఆకారంచూసి చకితుడై పోయాడు. భయంతో "అలా వున్నారేం" అన్నాడు.

మాష్టరుగారికా మాటలు వినబడలేదు. అలా శూన్యంలోకి చూస్తున్నారు. ఆలీ అంతర్ధాన మయాడు

లక్ష్మీదాసు నడిగేరు యిప్పుడు నేను ఆలీతో మాట్లాడుతున్నాను కదూ?

అతను చనిపోయాడు కాని అతని జాబు నా కివ్వండి. 'ఏఁటి! ఎప్పుడు? నిజమా? నిజం చెప్పుతున్నావా? లక్ష్మీదాస్'

'ఆఁ...నిజం పోష్టుమేన్ యిప్పుడే చెప్పేడు. ఆలీ చనిపోయి యిప్పటికి మూడు మాసాలైందని'

మాష్టరుగారు ఆశ్చర్యంలో చకితులై పోయారు. ఆలీ ఉత్తరం కిటికీలో గాలికి అల్లలాడుతుంది ఆయన లక్ష్మీదాస్‌వల్ల ఆలీ ఆఖరు మాటలు విన్నాడు, యిప్పుడే ఆలీ ద్వారంపై శబ్దం....ఆలీ కన్నీళ్ళు కారుస్తూ ప్రత్యక్షమవడం అయనకు సందేహం - భయం - ఒక్కసారి కలిగేయి, యిది నిజమా! లేక ఆయన కల్పనే ఆయన్ని మోసగించిందా? వచ్చింది లక్ష్మీదాసా ఆలీయా!

ప్రతిరోజులా ఆఫీసు కార్య కలాపాలు సాగిపోతున్నాయి. మాష్టరుగారు చిరునామాలు చదువుతున్నారు,

కాని యిదివరలో లా కాకుండ జాగ్రతగ విపులంగ చూస్తూ చదువుతున్నారు. ఆయనకిప్పుడు జాబువిలువ తెలిసింది. అది అమూల్యమైనది

ఆనాటి సాయంత్రం...మాష్టరుగారు లక్ష్మీదాసు ఆలీ సమాధి చేరుకున్నారు. ఆలీ ఉత్తరం సమాధిపైవుంచి సానుభూతిగ రెండు కన్నీటి బిందువులు రాల్చేరు.